# నేటిధాత్రి

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

ఆదివారం 14-07-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 88 రూ॥ 6.00



నేటిధాత్రి TELUGU DAILY

రిపోర్టర్లు కావలెను

గత "20 సంవత్సరముల" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్" లోని అని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999





## ఉద్యోగాల కోసం కొట్లాడి.. వాయిదా వేయమంటారా

ఇదంతా కొన్ని రాజకీయ పార్టీలు ఆడిస్తున్న డ్రామా

- ఇకనుంచి ఏటా జాబ్ క్యాలెంటర్ ప్రకటిస్తాం
- ఇంజనీరింగ్ కాలేజీలు నైపుణ్యాలపై దృష్టి సారించాలి
- ఈయేటి నుంచే రెగ్యులర్‌గా ఫీజు రియంబర్స్‌మెంట్
- త్వరలోనే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం
- గత పాలకుల కృషితో ఐటి,ఫార్మా రంగంలో నంబర్‌వన్ స్థానం
- జెఎన్‌టియూలో క్వాలిటీ ఇంజనీరింగ్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

8 లో

హైదరాబాద్,నేటిధాత్రి:
పదేళ్లు ఉద్యోగాల కోసం కొట్లాడిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే.. రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం రెచ్చగొడుతున్నాయని



## ఓయూ లో దాడులు


- తెలంగాణ ఎలక్షన్‌లో నిరుద్యోగుల సమస్యను ఎత్తుకున్న కాంగ్రెస్
- అధికారం రాగానే అయారాం... గయారాం అన్నట్టుగా వ్యవహారం
- శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులు
- మీడియాతో కూడా మాట్లాడనివ్వకుండా అడ్డుకుంటున్న పోలీసులు
- నిరుద్యోగులను పోలీసులు బలవంతంగా పోలీసు వ్యాన్లలో తరలించారు.
- ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగుల సమస్యను తీర్చాలంటూ లేదంటే తీవ్ర స్థాయిలో నిరసన చేపడుతాం: డీఎస్సీ అభ్యర్థులు



హైదరాబాద్ నేటిధాత్రి:
ఉస్మానియా యూనివర్సిటీలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. తెలంగాణ ఎలక్షన్‌లో నిరుద్యోగుల సమస్యను ఎత్తుకున్న కాంగ్రెస్ **అధికారం రాగానే అయారాం... గయారాం అన్నట్టుగా వ్యవహారం ఉందంటూ** శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులను పోలీసులు బలవంతంగా పోలీసు వ్యాన్లనో ఎక్కించి ఓయూ నుంచి తరలిస్తున్నారు. కనీసం మీడియాతో కూడా మాట్లాడనివ్వకుండా నిరుద్యోగులను పోలీసులు అడ్డుకుంటున్నారు. పోలీసుల చర్యలపై నిరుద్యోగులు తీవ్రంగా మండిపడుతున్నారు.

డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని నిరుద్యోగులు గత వారం పది రోజుల నుంచి నిరసనలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఓయూ లైబ్రరీ, ల్యాండ్ స్కేప్ గార్డెన్‌తో పాటు పలు హాస్టళ్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కనిపించిన విద్యార్థులను కనిపించినట్టే అరెస్టు చేస్తున్నారు. ఇక ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద శాంతియుత నిరసన తెలిపేందుక వచ్చిన డీఎస్సీ అభ్యర్థులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

డీఎస్సీ ఎగ్జామ్స్‌ను జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. డీఎస్సీకి సంబంధించిన హాల్ టికెట్లను కూడా అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. పలువురు అభ్యర్థులు డీఎస్సీ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని, నిరసనగా నిప్పంటించారు. డీఎస్సీని వాయిదా వేయాలిని డిమాండ్ చేస్తూ **ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగుల సమస్యనుతీర్చాలంటూ లేదంటే తీవ్ర స్థాయిలో నిరసన చేపడుతామని అంటున్న** డీఎస్సీ అభ్యర్థులు ,నిరుద్యోగులు.



## కేయూలో దారుణాలు

### ఒక ఘటన మరువకముందుకే మరో ఘటన.

- మొన్న ఊడిపడ్డ ఫ్యాను... నేడు ఊడిపడ్డ హెచ్చులు
- యూనివర్సిటీలో ఉండాలంటే ప్రాణాల మీదికి వచ్చినట్లే
- ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన లాభం లేదు.
- రిజిస్టార్ గో బ్యాక్ అంటూ రిజిస్టర్ మల్లారెడ్డిని నిలదీసిన విద్యార్థులు..

వరంగల్,నేటిధాత్రి:
వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడిన విషయం మరువక ముందే మరో ఘటన చోటుచేసుకున్నది. వర్సిటీలోని పోతన ఉమెన్స్ హాస్టల్‌లోని ఓ గదిలో అర్ధరాత్రి స్లాబ్ కుప్పకూలింది. అయితే ఆ సమయంలో గదిలో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టల్‌లో ఉండాలంటే ప్రాణాలమీదికి వస్తున్నదని, ఎన్నిసార్లు వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోతున్నదని చెప్పారు. హాస్టల్ వార్డెన్‌ను నిలదీశారు. పైకప్పు ఊడిన ఘటనపై విద్యార్థులు ఆందోళనకు దిగారు. రాణిరుద్రమదేవి హాస్టల్‌ను పరిశీలించడానికి వచ్చిన రిజిస్ట్రార్ మల్లారెడ్డిని నిలదిశారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనతో వాగ్వాదానికి దిగారు. రిజిస్ట్రార్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.కాగా, గత నెల 29న వర్సిటీ క్యాంపస్‌లోని ఉమెన్స్ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడటంతో పీజీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న లూనావత్ సంధ్య అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఫ్యాన్ మీదపడంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. తోటి విద్యార్థులు వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో హాస్టల్‌లోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటనపై కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. కేయూలోని రాణిరుద్రమ హాస్టల్‌ను శనివారం రిజిస్ట్రార్ మల్లారెడ్డి పరిశీలించారు. దీంతో విద్యార్థులు ఆయన్ను అడ్డుకున్నారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కేయూ రిజిస్ట్రార్ తో వాగ్వాదానికి దిగారు. శుక్రవారం కేయూ వసతిగృహంలోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.



## కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

- శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక

హైదరాబాద్,నేటిధాత్రి:
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు

8 లో

## పార్టీ మారుతున్న వాళ్లను చూసి బాధపడక్కర్లేదు

- పార్టీలు మారే ఎమ్మెల్యేలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు
- వాళ్లు తిరిగి వస్తామంటే ప్రజలు రానివ్వరని స్పష్టం
- త్వరలోనే పార్టీ సమావేశాలు .. కొత్తతరం నేతలను కేసీఆర్ ప్రోత్సహిస్తారు
- వచ్చే ఐదేళ్ల తర్వాత బీఆర్ఎస్ బ్రహ్మాండమైన మెజార్టీతో మళ్లీ అధికారంలోకి వస్తుంది: బోయిన్‌పల్లి వినోద్‌కుమార్



8 లో

హైదరబాద్,నేటిధాత్రి:
బీఆర్ఎస్‌లో గెలిచి వేరే పార్టీలో చేరుతున్న వాళ్లను చూసి బాధపడాల్సిన పనిలేదని మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. వాళ్లు అప్పుడు అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌లో చేరుతున్నామని చెప్పారని.. ఇప్పుడు కూడా అదే చెప్పి పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వాళ్లు తిరిగి వస్తామంటే ప్రజలు రానివ్వరని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బోయిన్‌పల్లి వినోద్‌కుమార్

## ఒకటో తేదీన వేతనాల చెల్లింపు ఉత్తమాటే



- ఈనెల 13 రోజులు గడిచినప్పటికీ మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్స్ కు అందని జీతాలు
- ఔట్ సోర్సింగ్, హవర్లీ బేస్డ్ టీచర్స్ పరిస్థితి కూడా అంతే
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగాల పొడిగింపు జులై31 వరకే ఇవ్వడం దుర్మార్గం
- మేనిఫెస్టోలో చెప్పినట్లుగా 42వేల వేతనం చెల్లించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్

హైదరాబాద్,నేటిధాత్రి:
ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నది. దీంతో ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నమనే మాటలు కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి. మోడల్ స్కూల్ టీచర్స్ కి గత 7 నెలల నుండి ఏ నెలలో కూడా 1 వ తేదీన వేతనాలు చెల్లించకపోవడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం. ఈనెల 13 రోజులు గడిచినప్పటికీ మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్స్ జీతాలు అందక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నెల 8 వ తేదీన సగం మంది ఉద్యోగులకు మాత్రమే వేతనాలు చెల్లించిన సర్కారు, రంగారెడ్డి, నిజామాబాద్, వనపర్తి, సూర్యపేట, సంగారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్ల, పెద్దపల్లి మొత్తం 8 జిల్లాలో పని చేస్తున్న వెయ్యి మందికి పైగా రెగ్యులర్ టీచర్స్ కి ఇంకా వేతనాలు చెల్లించలేదు. వీరితో పాటు మోడల్ స్కూల్స్ లో పని చేసే ఔట్ సోర్సింగ్, హవర్లీ బేస్డ్ టీచర్స్ (హెచ్‌బీటి) దాదాపు 2వేల మందికి ప్రభుత్వం వేతనాలు చెల్లించ లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించి ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిం చాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే గెస్ట్ లెక్చరర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడం బాధాకరం. అధికారంలోకి రాగానే 42 వేల రూపాయల వేతనం చెల్లిస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ, వారి ఉద్యోగ భవిష్యత్ ను దెబ్బతీసేలా కేవలం మార్చి31 నుంచి జులై 31 వరకే కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వడం దుర్మార్గం. ఇందులో ఏప్రిల్, మే నెలల్లో సెలవులే ఉండగా, కేవలం జూన్, జులై నెలకు మాత్రమే పొడిగింపు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఈ నిర్ణయం వల్ల గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న1654 మంది గెస్ట్ లెక్చరర్ల భవిష్యత్తు ప్రశ్నార్థక మయ్యే పరిస్థితి వచ్చింది. విద్యాసంవత్సరం మధ్యలో ఉద్యోగాలు నిలిపివేస్తే, ఎలా బతికేది అని లెక్చరర్లు, వారి కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి విద్యాసంవత్సరానికి పొడిగింపు ఉత్తర్వులు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. గెస్ట్ లెక్చరర్ల వ్యవస్థను ఎత్తేసేందుకు కుట్ర చేస్తున్నట్లు వారు ఆందోళనలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలి. అభయహస్తం మేనిఫెస్టోలో హామి ఇచ్చినట్లుగా గెస్ట్ లెక్చరర్లకు భరోసా ఇవ్వడంతో పాటు, నెలకు 42వేల వేతనం చెల్లించి, విద్యాసంవత్సరం చివరి వరకు ఉద్యోగ కాలాన్ని పొడగించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.



## రేవంత్ వింత చేష్టలు

- ఇన్నేళ్లుగా తీసుకున్న పెన్షన్ డబ్బులు రిటర్న్ ఇచ్చేయండి..
- 80 ఏండ్ల బామ్మకు రేవంత్ సర్కార్ నోటీసులు



హైదరాబాద్,నేటిధాత్రి:
ఆసరా పెన్షన్ డబ్బులు తిరిగి చెల్లించాలంటూ కొత్తగూడెం జిల్లా దాసరి మల్లమ్మ అనే వృద్ధురాలికి అధికారులు నోటీసులి

8 లో


నేటిధాత్రి®
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY




Saturday 13-7-2024 Page :8 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 86 Rs 6.00




Scan QR to hear and read this news in our Netidhatri






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

# Alliance Is Not Suitable For Telangana



- •Alliance is only confined to Andhra Pradesh
- •Alliance is an obstacle for rise of BJP in Telangana
- •BJP is already in strong position in the state
- •Don't spoil the favourable condition intentionally
- •Single fight is only give strength to BJP
- •It will give opportunity to those working for BJP since beginning
- •Alliance causes to rise dissatisfaction among party cadre
- •Alliance only benefits to TDP.
- •Janasena also gets some benefit
- •Final loser will be BJP only
- •Don't take hasty decisions
- •BJP shall make itself strengthen through Local Body elections
- •Seat sharing become difficult in alliance
- •TDP will show some impact
- •Janasena also shows its own impact
- •Then BJP existence will fell in danger
- •Now BJP is facing negative wave in the country
- •Only single fight benefits BJP

HYDERABAD,NETIDHATHRI: Following the single formula is not good, that had given positive result in any one region or state. Same situation does not prevail in all states. When we come to Telugu States, the alliance made between TDP+BJP+Janasena parties is proved its success in recent elections held in Andhra Pradesh. When we come to Telangana situation is totally different to that of Andhra Pradesh. Applying single formula in every state only leads to disastrous results. Single formula is not a science to apply everywhere. We must remember the fact, that these are politics. Only the prevailing situations only command the result but not single formula. If time is not favourable, the result may turn into topsy-turvy. The alliance formula might have succeeded in Andhra Pradesh but it is not applicable in Telangana. Especially for BJP it is correct to fight the elections on its own. Here alliance becomes troublesome for the party. If BJP underestimates its strength in Telangana it will turn into disastrous to the party growth. Previous election results were shown the weakening situation of BJP in total country. Even-though it had shown some rising trend in Telangana. BJP shall understand this point when going forward to form alliance. Before Assembly elections by removing Bandi Sanjay from Party President Post, BJP committed a great mistake and caused for defeat on its own. After that in Parliament elections BJP had shown its best performance by winning 8 seats. So, it is not good for BJP to go on alliance with other parties in Telangana which may cause suicidal affect on it. Having friendship with TDP will benefits to that party only. At present BJP has its strong hold in Telagnana when compare to TDP. In Telagnana the people from Seemandhra are in a position to play key role in elections. They can create strong impact in Hyderabad, Rangareddy, Adilabad, Nizamabad and Khammam districts. Such people really have strong intention towards TDP than BJP. Party leadership shall note this key point.

Chandrababu Naidu wants to control entire Telangana just by showing BJP before the screen. Chandrababu Naidu is not a stable political leader and can move anywhere whenever he feels benefit to him. He will be able to take any number of 'U'turns. Telangana leaders know well the intention of Chandrababu in making alliance with them in previous elections. If they follow the same trend it will become dubious to the party. Really speaking TDP in Telangana is in dormant position. Alliance with BJP will help it to regain its previous position. So alliance with BJP only benefits TDP. BJP will get no benefit from such alliance. Now in centre BJP has no full majority. Depending on the support of NDA alliance parties it is running the government. Now BJP can't move away from the wishes of TDP. In 2014 the same alliance group ruled the country. Then BJP didn't give either special status or funds to Polavaram project. It created some problems in allocating the funds to the state. It did not bother about Amaravathi. Seeing this attitude of BJP Chandrababu came out of the alliance but BJP never cared him. During 2019 elections Chandrababu fought the elections without alliance with BJP. Even he tried his level best; he lost the elections ultimately gone out of power.

During 2024 elections TDP was in a position that it lost all its hopes on coming to power. Then again Chandrababu wanted alliance with BJP and continue to put his efforts to make friendship with the party. Knowing best about the attitude of Chandrababu, BJP leadership didn't entertain him. They lost total confidence on Babu for his unstable attitude and for his opportunistic politics. With the help of Pawan Kalyan he was able to make alliance with BJP. BJP sensed about its position gradually weakening in North India. Then Modi accepted the alliance proposal of Babu. If you see, the estimations of Modi became correct but not Chandrababu. Telangana BJP leadership shall know about this fact. So it is better for them to follow the trend of party Central Leadership. Before Assembly elections Party became powerful in the state. Unfortunately Telangana leadership put constant pressure on Central leadership and finally became success in removing Bandi Sanjay from the Pary President post. Like that they dig their own pit. It is well known fact that if Bandi Sanjay remains in president post the result might have been different. Even-though with the push given by Bandi Sanjay party became successful in achieving 8 Parliament seats. When we look into the four decades political history, Telugudesam never offered seats those wanted by BJP. Even in last parliament elections, Chandrababu reluctant to offer seats those BJP asked. Telangana BJP leaders shall know this fact. Before the end of this month Chandrababu wants to conduct meeting at NTR Bhavan and keeping himself ready to announce party committees in Telangana. In near future Local Body elections will be held. It may take one year to conduct them. Before that Chandrababu wants to make his party strong in Telangana by rising party flags in every village. Making alliance with BJP and Janasena he will fight the Local Body Elections. Depending on how many ZPTCs and how many Zilla Parishads won his will move his future steps. Then automatically the BJP expectations become topsy-turvy and regaining its position will become very difficult. After becoming strengthened in the state, Chandrababu starts his bargaining and dominating politics in alliance. So it is the time for BJP to rise to a level that it can bargain more number of seats in making alliance. Present BJP leaders might not know about previous history of TDP. In 2009 BRS and TDP went to poll in combined. BRS totally extended its support to TDP but TDP never fully supported BRS in those elections. This is the political strategy followed by Chandrababu. In future BJP is not exception for it.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
14-07-2024 ఆదివారం



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బోడ డిన్నా

నేటిధాత్రి, వరంగల్ :
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా, శనివారం రోజు హైదరాబాదులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్ బోడా డిన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల పైన కొద్దిసేపు సీఎం రేవంత్ రెడ్డితో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చర్చించినట్లు తెలిసింది.



# ఇంటర్,డిగ్రీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి

## వీసీకే పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి అంబాలా అనిల్ కుమార్

పరకాల, నేటిధాత్రి :
విముక్తి చిరుతల పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణ కేంద్రం ప్రభుత్వ జూనియర్ విద్యార్థులకు డిగ్రీ విద్యార్థులకు మధ్యణ భోజణ పథకం ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలని వీసికె పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి అంబాలా అనిల్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఉన్న విద్యార్థులు చదువుకోవడానికి పేద విద్యార్థులు గ్రామాల నుంచి పట్టణ కేంద్రల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరియు డిగ్రీ కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్నం తినడానికి ఆహారం లేక ఎన్నో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కావున తక్షణమే ప్రభుత్వం కాలేజీల్లో




మధ్యన భోజనం ఏర్పాటు చెయ్యాలి విద్యార్థుల పక్షణ ఉండి విద్యార్థుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిదంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేసి విద్యార్థులకు అన్యాయం చేసిందని ఇప్పుడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను ఆదుకొని పేద విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ విశ్వతేజ,బొజ్జపెల్లి దిక్షిత్ కుమార్,పెండ్యాల సాయి, పవన్,పరకాల ఇంటర్ డిగ్రీ విద్యార్థులు,నాయకులు పాల్గొన్నారు.

# రైతుల పైన దాడి చేసిన గుమాస్తాలపై చర్యలు తీసుకోవాలి

- వరంగల్ లక్ష్మీపురం కురగాయల మార్కెట్లో రైతులపై దాడి చేసిన గుమస్తాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

నేటిధాత్రి, వరంగల్ :
వరంగల్ లక్ష్మీపురం కురగాయల మార్కెట్లో రైతులపై దాడి చేసిన గుమస్తాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుగాలం ఎండనక వాననక పంటలు పండిస్తూ దేశ ప్రజలకు అన్నం పెడుతున్న రైతులపై, వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో కి కూరగాయలు తీసుకువచ్చిన రైతులపై దాడి చేయడం అమానుషం అని





తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నాడు. రైతులు నిత్యం లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ కు రోజువారిగా వస్తున్నట్లుగానే కూరగాయలు అమ్ముకోవడానికి శుక్రవారం రాత్రి మూడు గంటలకు మార్కెట్ కు కూరగాయలు తీసుకురాగా, షాప్ నంబర్ 98లో పనిచేస్తున్న గుమస్తా సునీల్, రంజిత్ మరియు వినోద్ వీరితో పాటుగా మరికొందరు కలిసి, గీసుగొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన రైతులు సయింపు వెంకటేశ్వరరావు, వంజరపల్లి గ్రామ రైతు సిరుల రవీందర్ లను విపరీతంగా కొట్టడం జరిగింది అని, రైతులు పండించిన పంటను ఎక్కడైనా స్వేచ్ఛగా అమ్ముకునే విధంగా ఉండాలని ప్రభుత్వాలు ఓ పక్కన చెప్తుంటే మరో పక్కన రైతులు స్వేచ్ఛగా పంటను అమ్ముకోకుండా భయాందోళనకు గురిచేస్తూ పంటను తక్కువ ధరకు అమ్ముకునే విధంగా మార్కెట్లో రైతులను పెట్టుబడి దారులు మోసం చేయడం జరుగుతున్నది అని అన్నారు. ఈ రైతుల పై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని, రైతులపై దాడి చేసిన వారిపై పీడీ యాక్ట్ పెట్టి మరొక్కసారి ఏ రైతుపై దాడి చేయకుండా ప్రభుత్వం చూసే విధంగా స్వేచ్ఛగా పంటను అమ్ముకునే విధంగా సదుపాయాలు వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ లో ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా కోరడం జరిగినది. వీరిపై ఇంతేజార్ గ%శీ%జ్ పోలీస్ స్టేషన్లో రైతులు ఈరోజు వారిపై పిర్యాదు చేయడం జరిగినది. రైతులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున రైతాంగాన్ని కదిలించి రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యదర్శి ఓదెల రాజయ్య, బాధితుల సిరుల రవీందర్, సయింపు వెంకటేశ్వరరావు, రాంబాబు, బుచ్చిరెడ్డి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలి



నర్సంపేట, నేటిధాత్రి :
ముదిరాజు కులస్తులను బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్, ఎన్నారై విభాగం రాష్ట్ర ఇంచార్జ్ శానబోయిన రాజ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు జినుకల కొమ్మాలు ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మైనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అభయహస్తం లో భాగంగా ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని వారు అన్నారు. ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను నర్సంపేట కేంద్రంలో ఆవిష్కరించారు. ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువులు కుంటల పై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటార్ చొప్పరి సోమయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం,జిల్లా నాయకులు గుంటుక సోమయ్య, గోనెల నరహరి, వివిధ మండలాల అధ్యక్షులు నూనె నర్సయ్య, దామ సాంబయ్య,తోట సాంబయ్య, పల్లె రమేష్, పట్టణ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు, నాయిని వేణుచంద్, డ్యాగల కిరణ్, మౌటం రవి, బొల్ల స్వామి, పెండ్యాల సారయ్య, మత్స్యశాఖ సొసైటీ బాధ్యులు, వివిధ గ్రామాల పెద్దమనుషులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేయాలి

- ముదిరాజ్‌లను బీసీ - ఏలో చేర్చాలి
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్
- ప్రభుత్వానికి వినతిపత్రాల సమర్పణ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ
- ప్రభుత్వం ముందు పలు డిమాండ్‌లు

హన్మకొండ, నేటిధాత్రి :
ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని, ముదిరాజ్‌లను బీసీ - ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ పట్టణం మచిలీబజార్ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ కమ్యూనిటీ హాల్ నందు ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలను అందించే కార్యక్రమాన్ని సోమవారం నుంచి చేపట్టడంతో పాటు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రభుత్వం ముందు పలు డిమాండ్‌లను నెరవేర్చాలని రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పులి రజినీకాంత్ మాట్లాడుతూ... తెలంగాణలో అత్యంత ప్రాచీన, అధిక జనాభాగల కులమైన



ముదిరాజ్/ తెనుగోళ్ళు/ముత్తరాసి అయిన తాము సమాజములో అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని అన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను ఏర్పాటుతో పాటు ప్రతి సంవత్సరానికి 1000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మత్స్య శాఖలోని సొసైటీలకు ఎన్నికలు జరపాలని, మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని, ముదిరాజ్లకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కోరారు. నామినేటెడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చొప్పరి సోమయ్య, ఎన్ఆర్ఐ రాజ్‌కుమార్, పిట్టల సత్యనారాయణ, రవి కుమార్, మహేందర్, బయ్య శోభన్, పులి మధు, కుమారస్వామి, సారంగపాణి, సాంబమూర్తి, విక్రమ్, బుచ్చిరాజు, సదానందం, హరికృష్ణ, ప్రకాశ్, సమ్మయ్య, సాంబయ్య, వెంకటస్వామి, రవీందర్, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రైతు భరోసా సకాలంలో ఇవ్వాలి

నర్సంపేట, నేటిధాత్రి :
జూన్ నెలలో రైతులకు పెట్టుబడి సాయం అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ యూత్ నాయకులు బొల్లెపెల్లి కమల్ కుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు డబ్బులు రైతులకు మే,



జూన్ నెలలోనే రైతుల ఖాతాలో జమ చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగా రైతు భరోసా పథకానికి నియమ నిబంధనలు ఇప్పటివరకు ప్రకటించకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఆగస్టులోపు రైతు రుణమాఫీ చేయాలని కమల్ కుమార్ డిమాండ్ చేశారు.

# బాలాజీ పాఠశాలలో వనమహోత్సవం చిత్ర లేఖన పోటీలు

నర్సంపేట (టౌన్), నేటిధాత్రి :
తెలంగాణలో నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా నర్సంపేట పట్టణంలోని స్థానిక బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షర ద స్కూల్, ద్వారకపేట్ రోడ్‌లో గల బిట్స్ స్కూల్ లో వనమహోత్సవం సంబంధించిన చిత్ర లేఖన పోటీలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల లోని చిన్నారులు,విద్యార్థులు చెట్లను రక్షించాలి.. నీటిని పొదుపుగా వాడుకోవాలి.. భూమి కాలుష్యం కాకూడదు అనే అంశం పైన పాఠశాల ప్రాంగణంలో చిత్ర లేఖన పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాలాజీ సంస్థల చైర్మెన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ



మానవాళికి అటవీ సంపద ఎంతో అవసరం వుందని చెప్పారు. వృక్షో రక్షిత రక్షిత అని మొక్కలను పెట్టి వాటిని సంరక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయని ప్రతి ఒక్కరూ తన ఇంటి వద్ద మొక్కలు నాటలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. జ్యోతి గౌడ్ మాట్లాడుతూ కాలుష్యాన్ని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి సంరక్షణ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యా సంస్థల ట్రెజరర్ వనజ, సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, సిఏఓ సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సీఐ జితేందర్ రెడ్డిని ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలి

- డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్!
- బాధిత కుటుంబానికి 10 కొట్ల పరిహారం అందించాలి.
- డిబీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శ.

హసన్ పర్తి, నేటిధాత్రి :
అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి మరియు నలుగురు కానిస్టేబుల్ లను ఉద్యోగం నుండి శాశ్వతంగా తోలగించి, హత్యా నేరం నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి,చట్ట ప్రకారం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు.

శనివారం నల్లబెల్లి మండలం నారక్కేట గ్రామానికి చెందిన ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబాన్ని డిబిఎఫ్ ఆద్వర్యంలో పరమార్శించారు. ఎస్ఐ శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉన్నతమైన పోలీసు శాఖలో కూడా కుల వివక్షత ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. కుటుంబానికి



రాష్ట్ర ప్రభుత్వం పది కొట్ల నష్ట పరిహారం అందించి, కుటుంబంలో ఉద్యోగం, పిల్లల చదువును రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలన్నారు. సిఐ, నలుగురు కానిస్టేబుల్ లను వెంటనే ఉద్యోగాల నుండి శాశ్వతంగా తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్ట ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పోలీసు శాఖలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, ఎబిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కలకొటి మహేందర్,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, హెల్ఎచ్పియస్ నాయకులు అజ్మీరా వెంకట్, రవి, ప్రసంగి, మల్లేశం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజవీరయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన చైర్ పర్సన్



పరకాల, నేటిధాత్రి :
పరకాల మున్సిపల్ 22వ వార్డ్ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య తండ్రి కొలనుపాక రాజ వీరయ్య శనివారం రోజు ఉదయం పరమపదించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఈ కార్యక్రమంలో వరంగల్ కార్పొరేటర్లు రావుల కిషన్,బైరి శ్రావణ్,కౌన్సిలర్ బండి రాణి సదానందం గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శ్రీధర్, పరకాల మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్,పంచగిరి రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల రిజర్వేషన్ కోసం అన్ని సంఘాలు ఏకం కావాలి

## మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

హన్మకొండ, నేటిధాత్రి :
పల్లె పల్లెకు మెపా పయనం"లో భాగంగా శనివారం సంగెం మండలం,నల్లబెల్లి గ్రామంలో గ్రామ మత్స్య శాఖ చైర్మెన్ నీరటి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మెపా తెలంగాణ (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో చేర్చిన ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశంను పరిష్కరించాలని, లేనిచో అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్య ఉద్యమాలు చేస్తారని అన్నారు. మేము ఎంతో మాకు అంత వాటా ఇవ్వాలని, అనంతరం రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లు తమ సత్తా చాటాలని అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ముదిరాజ్‌లు అందరూ ముక్త కంఠంతో ఐక్య నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నీరటి సూరయ్య, సారంగం, సమ్మయ్య,సంపత్,ఐలయ్య, రాజు, సుధాకర్,యెడ ఎల్లయ్య,సతీష్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ సమస్యలను పరిష్కరించాలి

## ఏబీఎస్ఎఫ్ అధ్యక్షులు నరేందర్ (కేయూ)

కేయూ క్యాంపస్, నేటిధాత్రి :
కాకతీయ విశ్వవిద్యాలయం సమస్యలకు నిలయంగా మారిందని ఏబిఎస్ఎఫ్ కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు దూడపాక నరేందర్ అన్నారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ, గత నెలలో పోతన లేడీస్ హాస్టల్ లో పొలిటికల్ సైన్స్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఒక అమ్మాయి తలపై ఫ్యాన్ పడిందని ఆ అమ్మాయికి యూనివర్సిటీ అధికారులు ఎటువంటి న్యాయం చేయలేదని, విద్యార్థులు విద్యార్థి సంఘాలు ఘటనపై అధికారులను ప్రశ్నించగా వారు పట్టించుకోకపోవడం బాధాకరమని, శిథిలావస్థలో ఉన్న పోతన హాస్టల్‌లోని అమ్మాయిలకు వేరే హాస్టల్ కేటాయించాలని ఏబిఎస్ఎఫ్ తరపున అధికారులు కోరామని, కానీ వారు పట్టించుకోలేదని వాపోయారు. అలాగే ఆ ఘటనను మరవక ముందే అదే పోతన హాస్టల్లో రూమ్ నెంబర్ 94 లో సీలింగ్ పెచ్చులూడి కింద పడ్డాయి. ఆ సమయంలో విద్యార్థులు ఎవరు రూమ్ లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు. ఘటన గురించి తెలుసుకున్న ఏ బి ఎస్ ఎఫ్ నాయకులు,వివిధ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో రిజిస్ట్రార్ గారు అమ్మాయిలకు సమ్మక్క సారక్క న్యూ హాస్టల్ కేటాయిస్తామని తెలియజేయడంతో అర్ధరాత్రి



వరకు సాగిన ఆందోళన విరమించారు. కానీ అమ్మాయిలకు కేటాయించబోయే సమ్మక్క సారక్క న్యూ హాస్టల్ కూడా ఎన్నో సమస్యలకు నిలయంగా ఉందని కనీసం సరైన సౌకర్యాలు అయినా కాంపౌండ్ వాల్, వాష్ రూమ్స్, నీరు, అమ్మాయిలకు పూర్తి భద్రత, కల్పించిన తర్వాతనే హాస్టల్ కేటాయించాలని రిజిస్ట్రార్‌ని యూనివర్సిటీ అధికారులను మీడియా ముఖంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, కేయూ ఇంచార్జ్ మచ్చ పవన్ కళ్యాణ్,వైస్ ప్రెసిడెంట్ హర్షం చరణ్, కార్యదర్శి బండారి పృథ్వీరాజ్, అధికార ప్రతినిధి రత్నాకర్, అలాగే వివిధ విద్యార్థి ఉద్యమ నాయకులు, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఎంపీ డా. కడియం కావ్యకి గజమాలతో ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వరంగల్, నేటిధాత్రి :
వరంగల్‌ను ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మడికొండ, సత్య సాయి కన్వెన్షన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభకు వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓరుగల్లు కోట నుండి ఎర్రకోటకు తనను పంపించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించిన వర్ధన్నపేట ప్రజలకు ఋణపడి ఉంటానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. నరేంద్ర మోడీ ఓటమి భయంతో పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

పాలనలో కాళ్లు విరిగిన మోడీ ఒక వైపు నితీష్ కుమార్ మరో వైపు చంద్రబాబు చేతి కర్రల సహాయంతో మోడీ నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కేంద్రంలో



వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల గడవు మరికొంత కాలం పెంచాలని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రాన్ని కోరడంతో గడువు పెరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు 24 గం. లు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ సంస్థ చైర్మన్ జంగా రాఘవరెడ్డి , హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, హనుమకొండ జిల్లా కోసాన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ అధ్యక్షులు దేవేందర్, ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు,



కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడుత వెంటనే విడుదల చెయ్యాలి

▶▶ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్



**హుజురాబాద్, నేటిధాత్రి:**
శనివారం హుజరాబాద్ లోని వారి నివాసంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి పేద కుటుంబాలు అంటే దళిత కుటుంబాలే అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు వారి కుటుంబాలను ఉపాధి ద్వారా ఆదుకోవాలని ఒక ఆలోచనతో దళిత బంధు పథకాన్ని 10 లక్షల ఆర్థిక సహాయంతో బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా వారికి ఎలాంటి షరతులు లేకుండా ఈ పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇందులో దాదాపుగా 18021 మంది దళిత కుటుంబాలు ఈ పథకానికి అర్హులయ్యారు. ఈ కుటుంబాలకు గత ప్రభుత్వంలో దళిత బంధు మొదటి విడతగా ఒక్కొక్కరికి సుమారు 5 లక్షల రూపాయలు మొదటి విడతగా ఇవ్వడం జరిగింది. ఇందులో కొంతమంది వాహనాలను మరికొంతమంది షాపులను డైరీ ఫామ్ ఈ పథకం ద్వారా వినియోగించడం జరిగింది. 2023 అక్టోబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికల రావడం ద్వారా ఈ పథకానికి సంబంధించిన రెండో విడత ఎలక్షన్ కమిషన్ ఆపివేయడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం 10 లక్షల ఇచ్చింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళితులకు 12 లక్షలు ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న కనీసం 12 లక్షలు ఇవ్వకపోవడం కాకుండా రెండో విడతగా వారి అకౌంట్లో ఉన్న డబ్బులను ఫ్రీజ్ చేయించి రెండో విడతను దళితులకు ఇవ్వకుండా వారిని ఇబ్బందులు పెడుతున్నారు. రెండో విడత డబ్బులు రాక వారిలో కొంతమంది వాహనాలకు బాడీ కట్టించుకోలేని పరిస్థితి బండి నడిస్తేనే గాని ఆ కుటుంబాలకు తిండి దొరకని పరిస్థితి మరికొంతమంది వారి షాపులకు అద్దె కట్టలేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి దళిత బంధు రెండో విడతను విడుదల చేయాలని దళితుల పక్షాన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇన్ని రోజులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను నియమించకపోవడం ఇప్పుడు నియమించిన తర్వాత కూడా స్పందించకపోవడం చాలా సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు , మోరె మధు మంద రాజేష్ ,శంకర్ ,చంద్రమౌళి, ,రమేష్ , నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అపార్టుమెంట్‌లో ఎగిసిపడుతున్న అగ్నికీలలు



**డేస్క్, నేటిధాత్రి:**
బీహార్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బీహార్ రాజధాని పట్నాలోని బోరింగ్ రోడ్ ఏరియాలో గల ఓ అపార్టుమెంట్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళకు గురయ్యారు. తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పుతున్నారు. అపార్టుమెంట్ పై ఫ్లోర్‌లోని మూడు కిటికీల నుంచి అగ్నికీలలు ఎగిసిపడుతున్నాయి. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి

- ♦ ఐదు గ్రామాలకు అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి.
- ♦ తెలంగాణ రాష్ట్రం కొనే తొలి కంటైనర్ ఆసుపత్రి ఆరోగ్య కేంద్రంను ప్రారంభించిన మంత్రి
- ♦ రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా నేటిధాత్రి:**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం పోచాపూర్ గ్రామాలలో లో ఏర్పాటు చేసిన తొలి కంటైనర్ ఆసుపత్రి ఆరోగ్య ఉపకేంద్రం ని మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఎస్పీ శబరీష్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ ఈ ప్రాంతంలో గుట్టలపై ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని , ఆరోగ్య సమస్యలు వస్తె అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవ తో రాష్ట్రంలోని తొలి కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు నాలుగు పడకల కోసం సుమారు రూ.7 లక్షల వ్యయంతో దీన్ని రూపొందించమని రెండు రోజుల క్రితం హైదరాబాదు నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చి పోచాపూర్ గ్రామం లో ఏర్పాటు చేశామని అన్నారు ఈ కంటైనర్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్ , మందులు ఏర్పాటు చేశామని ఒక ఏఎన్ఎం ఒక ఆశా కార్యకర్త విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. అనంతరం మంత్రి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ పోచపూర్ లోని గురుకులం ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు

# గుండాల ఎస్ఐ రాజమౌళి ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు




**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
కొద్దిరోజుల క్రితం ఎస్ఐ ల బదిలీల ప్రక్రియలో భాగంగా గుండాల మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్ఐ గా నియమితులైన రాజమౌళి ని పీఎస్ఆర్,పీవీఆర్ యువసేన మండల కో ఆర్డినేటర్ ఎస్కె ఖదీర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి షాల్వాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ముత్తాపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పూనెం సమ్మయ్య,మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, సీనియర్ నాయకులు మోకాళ్ళ బుచ్చయ్య, మండల యువజన నాయకులు దార అశోక్, ఖాసీం, వాజీద్, పల్లపు రాజేష్, బొంగు చంద్రశేఖర్, నూనావత్ రవి, సక్కు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అసెంబ్లీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్తరాఖండ్‌లో బీజేపీకి షాక్..!



**డేస్క్, నేటిధాత్రి:**
అసెంబ్లీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని మొత్తం 13 అసెంబ్లీ స్థానాలకు ఇటీవల ఉప ఎన్నికలు జరిగాయి. ఇవాళ కౌంటింగ్ నిర్వహించారు. దాదాపు అన్ని రాష్ట్రాల్లో అధికార పార్టీల అభ్యర్థులే విజయం సాధించారు. కానీ ఉత్తరాఖండ్‌లో మాత్రం బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. అదేవిధంగా బీహార్‌లో ఉప ఎన్నిక జరిగిన ఏకైక అసెంబ్లీ స్థానాన్ని కూడా అధికార ఎన్డీఏ కూటమి నిలబెట్టుకోలేకపోయింది. పశ్చిమబెంగాల్‌లో రాయ్‌గంజ్, రాణాఘాట్ దక్షిణ్, బాగ్దా, మనిక్‌తలా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగగా మొత్తం నాలుగు స్థానాలను అధికార టీఎంసీ కైవసం చేసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో మూడు స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా రెండు చోట్ల అధికార కాంగ్రెస్, ఒక స్థానంలో ప్రతిపక్ష బీజేపీ గెలిచాయి. దేహ్రా, నాలాగఢ్‌లలో కాంగ్రెస్ గెలువగా.. హమీర్‌పూర్ స్థానంలో బీజేపీ నెగ్గింది. ఉత్తరాఖండ్‌లో బద్రీనాథ్, మంగ్లౌర్ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరగగా రెండు స్థానాల్లోనూ అధికార బీజేపీ ఓటమి పాలైంది. ఆ రెండు చోట్లా ప్రతిపక్ష కాంగ్రెస్ విజయం సాధించింది. పంజాబ్‌లో ఉప ఎన్నిక జరిగిన ఏకైక నియోజకవర్గం జలంధర్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించింది. తమిళనాడులో ఉప ఎన్నిక జరిగిన ఏకైక స్థానం విక్రవందిలో అధికార డీఎంకే గెలిచింది. మధ్యప్రదేశ్‌లో ఉప ఎన్నిక జరిగిన అమర్‌వార నియోజకవర్గంలో కూడా అధికార బీజేపీ నెగ్గింది. బీహార్‌లోని రూపౌలీ నియోజకవర్గంలో మాత్రం ప్రజలు ఏ పార్టీని నమ్మలేదు. అక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థిని గెలిపించారు. మొత్తంగా 13 అసెంబ్లీ స్థానాలకుగాను కాంగ్రెస్ పార్టీ 4, టీఎంసీ 4, బీజేపీ 2, ఆప్ 1, డీఎంకే 1, ఇండిపెండెంట్ ఒక స్థానంలో విజయం సాధించారు.

# సైకాలజిస్ట్ కు ఇన్స్ పైరింగ్ అవార్డు



**సిరిసిల్ల, (నేటిధాత్రి):** సిరిసిల్లకు చెందిన సైకాలజిస్ట్ డాక్టర్ కె. పున్నం చందర్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఇన్స్ పైరింగ్ సైకాలజిస్టు అవార్డును అందుకున్నారు. శనివారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మాజీ మంత్రి త్రిపురాన వెంకటరత్నం, మాజీ కేంద్రమంత్రి ఎస్. వేణుగోపాల చారి, యాక్టర్ కె.వి ప్రదీప్ ల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆత్మహత్యల నిరోధంపై తాను చేస్తున్న కృషి దేశవ్యాప్తంగా అనుసరణీయంగా ఉందని పలువురు వక్తలు ఆయన ను అభినందించారు. అవార్డు రావడం పట్ల పున్నం చందర్ ను సైకాలజిస్ట్ అల్వాల ఈశ్వర్, ఆడెపు వేణు, అయ్యప్ప రాము, ఎలగొండ ఆంజనేయులు, జె ఎస్ అరవింద్, వాసాల హరిప్రసాద్ లు అభినందించారు.

# భ్రూణ హత్యలపై ప్రభుత్వం సీరియస్

- ➢ చట్టవిరుద్ధంగా అక్రమ అబార్షన్లు చేసిన మాధవి నర్సింగ్ హోమ్ సీజ్
- ➢ నర్సింగ్ హోమ్లు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత

**హుజురాబాద్, నేటిధాత్రి:** హుజురాబాద్ అక్రమ అబార్షన్లు చేస్తూ సమాజానికి తలవంపులు తెచ్చి న హుజరాబాద్ పట్టణంలోని శ్రీ మాధవి నర్సింగ్ హోమ్ కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా వైద్యా శాఖ అధికారులు సీజ్ చేశారు తెలంగాణలోనే సంచలనం కలిగించిన భ్రూణ హత్యలపై ప్రభుత్వం సీరియస్ కావడంతో హుటాహుటిన జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ సుజాత ఎం సి హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా జువేరియా హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి చందు లు పోలీసుల సహాయంతో పట్టణంలోని శ్రీ మాధవి నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేశారు స్కానింగ్ రూమ్ ల్యాబ్ బెడ్స్ ఇతర గదులను తనిఖీ చేసి నిబంధనల ప్రకారం లేవని గుర్తించారు ఆస్పత్రి ముందు ప్రదర్శించిన డాక్టర్ల పేర్లు ఆసుపత్రికి వచ్చి వైద్యం చేసే డాక్టర్ల పేర్లకు సరిపోవడం లేదని తేలింది రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న డాక్టర్లకు బదులుగా వేరే వారు వస్తున్నారని స్పష్టమైనది బాత్రూంలు రోగులు ఉండే గదులు సక్రమంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా లేకపోవడమే కాకుండా రికార్డును కూడా పూర్తి చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు డి ఆర్ ఏ చట్ట ప్రకారం ఆస్పత్రులు నిర్వహించుకోవాలని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా ఏ ప్రైవేటు ఆసుపత్రులు నడుపుతున్నట్లు ఆరోపణలు వస్తే వాటిని సీజ్ చేయడానికి వెనుకాడేది లేదని అన్నారు అక్రమ అబార్షన్ల రాకెట్ లో ముగ్గురు అరెస్టై రిమాండ్ కు వెళ్లారని ఈ ప్రక్రియలో పాల్గొన్న వైద్యురాలు ఎవరు అనేది విచారణ జరుగుతుందని ఆమె తెలిపారు విచారణ అనంతరం సదరు డాక్టర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు జమ్మికుంట ప్రాంతాలలో ఆసుపత్రుల యజమానులు నిబంధనల ప్రకారం నడపలేకపోతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు గతంలో జమ్మికుంటలో లింగ నిర్ధారణ చేసి అబార్షన్ చేసిన నర్సింగ్ హోమ్ పై కేసు నమోదు అయిందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ రంగారెడ్డి జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ కాంతారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్ హుస్సేన్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ శ్రీదుర్గ ఆస్పత్రి తనిఖీ

రాబాద్ పట్టణంలోని మాధవి నర్సింగ్ హోమ్ తనిఖీ అనంతరం పక్కనే ఉన్న శ్రీ దుర్గా ఆసుపత్రిని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుజాత డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు లు తనిఖీ చేశారు పట్టణంలో వెలసిన సుమారు 50 కి పైగా ప్రైవేటు దావా కాలాలు అన్నిటిని పరిశీలించి అనుమతి లేని వాటికి నోటీసులు జారీ చేసినట్లు డిప్యూటీ డిఎంహెచ్వో తెలిపారు

# 2054 నాటికి 170 కోట్లు

▶▶ తర్వాత 12 శాతం తగ్గే అవకాశాలు

▶▶ భారత జనాభాపై ఐరాస అంచనాలు

**డేస్క్, నేటిధాత్రి:**
యునైటెడ్ నేషన్స్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా చైనాను దాటేసి భారత్ ఇప్పటికే అగ్రస్థానానికి చేరుకున్నది. 2054 నాటికి దేశ జనాభా దాదాపు 170 కోట్లకు చేరుకొంటుందని ఐక్యరాజ్యసమితి తాజాగా అంచనా వేసింది. ఆ తర్వాత 12 శాతం(దాదాపు 20 కోట్లు) తగ్గుదల ఉంటుందని, అయినప్పటికీ, ఈ శతాబ్దం అంతా ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ కొనసాగుతుందని ఐరాస ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం(డీఈఎస్ఏ) 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్-2024' నివేదికలో తెలిపింది. ఇదే సమయంలో జననాల రేటు తగ్గుదలతో చైనాలో జనాభా భారీగా పడిపోతుందని, 2025 నాటికి 121 కోట్లకు, ఈ శతాబ్దం చివరి నాటికి ఏకంగా 63.3 కోట్లకు దిగి వస్తుందని అంచనా కట్టింది.

**ప్రపంచ జనాభా పెరుగుదల**
2024- 820 కోట్లు
2080- 1,030 కోట్లు(అంచనా)
2100- 1,020 కోట్లు(అంచనా)

**భారత్ జనాభా పెరుగుదల**
2024- 145 కోట్లు
2054- 170 కోట్లు( అంచనా)
2,100 -150 కోట్లు(అంచనా)

**భారీగా తగ్గనున్న చైనా జనాభా**
2024- 141 కోట్లు
2054- 121 కోట్లు(అంచనా)
2,100- 63.3 కోట్లు(అంచనా)



# చంద్రుడిపై వేగంగా గడుస్తున్న సమయం

**న్యూయార్క్, నేటిధాత్రి:** భూమితో పోల్చినప్పుడు చంద్రుడిపై సమయం వేగంగా గడుస్తున్నట్టు నాసా గుర్తించింది. నాసాకు చెందిన జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీ పరిశోధకులు చంద్రుడిపై సమయాన్ని అధ్యయనం చేసి.. భూమితో పోలిస్తే చంద్రుడిపై సమయం రోజుకు 0.0000575 సెకన్లు వేగంగా గడుస్తున్నట్టు తేల్చారు. చంద్రుడిపై గురుత్వాకర్షణ శక్తి తక్కువ ఉండటమే దీనికి కారణంగా భావిస్తున్నారు. ఇది చాలా చిన్న తేడానే అనిపించినప్పటికీ అంతరిక్ష ప్రయోగాలు, నావిగేషన్ వ్యవస్థలకు సంబంధించి ఈ సూక్ష్మ తేడాను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.





# డోనాల్డ్ ట్రంప్ పార్టీకి మస్క్ భారీ విరాళం


**వాషింగ్టన్, నేటిధాత్రి:**
అమెరికా బిలియనీర్ ఎలన్ మస్క్ డోనాల్డ్ ట్రంప్ పార్టీకి భారీగా విరాళాలు ఇచ్చారు. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున మరోసారి ట్రంప్ పోటీలో ఉండనున్నారు. అయితే ట్రంప్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అమెరికా ప్యాక్ అనే కంపెనీకి మస్క్ భారీ స్థాయిలో విరాళాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా పోటీ చేయనున్న బైడెన్‌పై మస్క్ ఇటీవల విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అయితే ట్రంప్ కోసం పనిచేసే అమెరికా ప్యాక్ సంస్థకు మస్క్ ఎంత ఇచ్చారన్న విషయం ఇంకా స్పష్టంగా తెలియదు. కానీ ఆ సంస్థ మాత్రం ఈనెల లోనే దోనార్ల జాబితాను రిలీజ్ చేయనున్నది. రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా వచ్చే వారం డోనాల్డ్ ట్రంప్‌ను నామినేట్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మస్క్‌తో పాటు ఇతర సంపన్న దాతలను ఇటీవల ట్రంప్ కలుసుకున్నారు. సుమారు 263 బిలియన్ల డాలర్ల ఆస్తులు ఉన్న మస్క్ తొలుత రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు ప్రకటించారు. కానీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ ఆయన రిపబ్లికన్ పార్టీకి అనుకూలంగా మారుతున్నట్లు తెలుస్తోంది. తన సోషల్ మీడియా ఎక్స్‌లో డెమోక్రాట్లకు వ్యతిరేకంగా ఎప్పుడూ కామెంట్ చేస్తూనే ఉన్నారు. నిజానికి పబ్లిక్‌గా ఎవరికి సపోర్ట్ ఇస్తారన్న విషయాన్ని మస్క్ క్లారిటీగా ఇప్పటి వరకు చెప్పలేదు.

# సినిధాత్రి

# స్పీడ్ పెంచిన వెంకటేశ్ మరో దర్శకుడికి గ్రీన్‌సిగ్నల్?



**దేస్క్, నేటిధాత్రి:**
వెంకటేశ్ మళ్లీ స్పీడ్ పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న చిత్రం ఇటీవలే మొదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా నిర్మాణంలో ఉండగానే, మరో దర్శకుడికి ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారట. ఆ దర్శకుడెవరో కాదు, నీదీ నాదీ ఒకే కథ, విరాటపర్వం చిత్రాలతో అభిరుచిగల దర్శకుడిగా ప్రశంసలందుకున్న వేణు ఊడుగుల. ప్రస్తుతం ఆయన ఈ స్క్రిప్ట్ పనిమీదే బిజీగా ఉన్నారట. మల్టీస్టారర్ కథాంశంతో రూపొందనున్న ఈ సినిమాలో వెంకటేశ్‌తో పాటు మరో ఇద్దరు యువహీరోలు నటించనున్నట్టు సమాచారం. సురేశ్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందనున్నట్టు తెలుస్తున్నది. సామాజిక సమస్యల చుట్టూ అల్లుకున్న కథలతో సినిమాలు తీసే వేణు ఉడుగుల.. వెంకటేశ్ కోసం ఏ తరహా కథను ఎంచుకున్నాడో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



# ప్రణీత్ హనుమంతు వలన ఓటీటీ వాయిదా పడిన 'హరోంహర'.

టాలీవుడ్ నటుడు సుధీర్‌బాబు ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'హరోంహర' 'ది రివోల్ట్' అనేది ఉపశీర్షిక. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమాకు జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించగా.. మాళవికా శర్మ కథానాయికగా నటించింది. సుమంత్ జి.నాయుడు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా జూన్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా సుధీర్‌బాబుకు మంచి మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ఓటీటీలోకి రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వలన ఓటీటీ తేదీ వాయిదా పడింది. మొదట ఈ సినిమాను జూలై 11న స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు తెలుగు ఓటీటీ వేదికలు 'ఈటీవీ విన్'తో పాటు 'ఆహా' ప్రకటించాయి. కానీ విడుదల తేదీని వాయిదా వేస్తూ కొత్త విడుదల తేదీని ప్రకటించాయి. జూలై 18వ తేదీన ఈ మూవీని తీసుకురానున్నట్లు 'ఈటీవీ విన్' వెల్లడించింది. అయితే ఈ సినిమా వాయిదాకు తెలుగు యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు కారణం అని తెలుస్తుంది. ప్రణీత్ హనుమంతు ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో నటించాడు. అయితే రీసెంట్‌గా ప్రణీత్ తండ్రీకూతుళ్ల బంధంపై చేసిన వ్యాఖ్యల కారణంగా అతడిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రస్తుతం అతడు చంచల్‌గూడలో జైలు జీవితం గడుపుతున్నాడు. అయితే 'హరోంహర' సినిమాలో అతడు కనిపిస్తే మూవీకి నెగిటివ్ అయ్యే అవకాశం ఉందని అందుకే అతడి సీన్స్ కట్ చేసి ఓటీటీకి కొత్త వెర్షన్‌ను విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది. 1989 నాటి చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో జరిగిన కథాంశంతో వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఈ మూవీలో మాళవిక, సునీల్ రవి కాలే, కేజీఎఫ్ ఫేమ్ లక్కీ లక్ష్మణ్, అర్జున్ గోవిందా కీలక పాత్రల్లో కనిపించారు.

# ఫిల్మ్‌ఫేర్‌లో సాయిపల్లవి కొత్త రికార్డు



కథానాయికగా అడుగుపెట్టిన వేళావిశేషం. అనతికాలంలోనే అద్భుతమైన పేరుప్రఖ్యాతులు సొంతం చేసుకున్నది అగ్ర నటి సాయిపల్లవి శంతామరై. తొమ్మిదేళ్ల కెరీర్. చేసింది 19 సినిమాలు. ఈ కాస్త పిరియడ్‌లోనే ఆరు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకోవడం సామాన్య మైన విషయం కాదు.ఇప్పటివరకూ ఆరు ఫిల్మ్‌ఫేర్స్ అందుకున్న కథానాయిక దేశంలోనే లేరు. పాతతరం కథానాయిక నూతన్ సమర్థ్, సీనియర్ కథానాయిక కాజోల్, అలి యాభట్, వీరితోపాటు సాయిపల్లవి ఇప్పటివరకూ తలా అయిదుసార్లు ఫిల్మ్‌ఫేర్లు అందుకొని టాప్ లిస్ట్ ఉన్నారు. రీసెంట్‌గా ప్రకటించిన ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో అందర్నీ వెనక్కినెట్టి ఆరో ఫిల్మ్‌ఫేర్‌కు ఎంపికయ్యింది సాయిపల్లవి. ఇది నిజంగా గొప్ప విషయం. తొలి సినిమా 'ప్రేమమ్', తొలి తెలుగు సినిమా 'ఫిదా', శ్యామ్‌సింగరాయ్, లవ్‌స్టోరీ, గార్గీ సినిమాలకు గాను అయిదుసార్లు ఫిల్మ్‌ఫేర్‌లు అందుకున్న సాయిపల్లవి, 2022 సంవత్సరానికి గాను 'విరాటపర్వం' సినిమాకు బెస్ట్ యాక్ట్రస్‌గా ఆరోసారి ఫిల్మ్‌ఫేర్‌ని అందుకోనున్నది. పైగా వాటిలో నాలుగు తెలుగు సినిమాలే కావడం విశేషం. ఈ సందర్భంగా సాయిపల్లవిపై ప్రశంసల వర్షం కురుస్తున్నది.


# కుటుంబసభ్యులు, అతిథులతో కలిసి జోరుగా అంబానీ దంపతుల డ్యాన్స్



ప్రముఖ పారిశ్రామివేత్త ముకేశ్ అంబానీ రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ వివాహం ఘనంగా జరిగింది. కుటుంససభ్యులు, బంధుమిత్రులు, సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన పలువురు అతిథుల సమక్షంలో వధువు రాధికా మర్చంట్ మెడలో అనంత్ అంబానీ మూడు ముళ్లు వేశారు. ఈ సందర్భంగా అంబానీ దంపతుల ఆనందానికి అవధులు లేవు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అతిథులతో కలిసి వాళ్లు డ్యాన్స్ చేశారు. సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు తమ డ్యాన్స్‌తో అలరించారు. డీజే పాటలు, ప్రముఖుల నృత్యాలతో ఈ కల్యాణోత్సవానికి వేదిక అయిన 'జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ సందడిసందడిగా మారింది. ఆ సందడికి సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.


# బురద జల్లుకోవడం పరిపాటైపోయింది

'ఎదిగే వారిని సాటివాళ్లే కిందికి లాగడం సహజంగా పాలిటిక్స్‌లో జరుగుతుంటుంది. ఇప్పుడు చిత్రపరిశ్రమలో కూడా జరుగుతోంది.' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు బాలీవుడ్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్. ఆయన నటించిన 'సర్ఫిరా' చిత్రం శుక్రవారం విడుదలైంది. ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా మాట్లాడారు అక్షయ్‌కుమార్ 'నాది 34ఏళ్ల కెరీర్. ఒప్పుకున్న సినిమాకోసం ఎంతకష్టాన్నయినా ఇష్టంగా అనుభవిస్తా. నేను ఒకేసారి 17 సినిమాలకు పనిచేసిన రోజులున్నాయి. అవన్నీ 8నెలల కాలంలో విడుదలయ్యాయి. అది రికార్డ్. నేను హిట్స్ ఇస్తున్న రోజుల్లో నా గురించి అందరూ గొప్పగా మాట్లాడేవారు. ఇప్పుడు నా సినిమాలు కొన్ని ఫ్లాపులయ్యే సరికి వేరే విధంగా మాట్లాడుతున్నారు. పైగా కెరీర్‌కి ఇబ్బంది కలిగేలా కూడా ప్రవర్తిస్తున్నారు. వారెవరో తెలుసుకోవాల్సిన అవసరం నాకు లేదు. ఆలోచించను కూడా. పొలిటీషియన్స్ ఒకరినొకరు తిట్టుకున్నట్టు హీరో ఇంకో హీరోపై, దర్శకుడు మరో దర్శకుడిపై, అలాగే నిర్మాతలు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడం పరిపాటైపోయింది. ఈ విధానం సమాజానికి మంచిది కాదు' అంటూ వాపోయారు అక్షయ్‌కుమార్.



# హుషారుగా విజిలేస్కో ఆకట్టుకుంటున్న సెలబ్రేషన్ సాంగ్

తమిళ అగ్ర కథానాయకుడు దళపతి విజయ్ తాజా చిత్రం (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్). వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తున్నది. సైన్స్‌ఫిక్షన్, దేశభక్తి ప్రధాన అంశాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హీరో విజయ్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారు. ఈ సినిమాలోని డ్యాన్స్ ఆంథమ్ 'విజిలేస్కో..' శుక్రవారం విడుదలైంది. యువన్‌శంకర్‌రాజా స్వరపరచిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. హుషారైన బీట్‌తో సెలబ్రేషన్ సాంగ్‌గా ఆకట్టుకుంటున్నది. ఈ లిరికల్ వీడియోలో ప్రభుదేవా, ప్రశాంత్, అజ్మల్ అమీర్‌లతో కలిసి విజయ్ డ్యాన్స్‌లో అదరగొట్టారు. ఈ సినిమా తెలుగు వెర్షన్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ విడుదల చేయనుంది.



# రూ.1000 కోట్ల క్లబ్‌లో 'కల్కి'.. కర్ణుడి గెటప్‌లో ప్రభాస్ స్పెషల్ పోస్టర్ రిలీజ్



పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను ఇంకా కొనసాగిస్తుంది. తాజాగా ఈ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కర్ణుడి గెటప్‌లో ఉన్న ప్రభాస్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా కేవలం 17 రోజుల్లోనే రూ.1000 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి మూడవ సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి 2, ఆర్‌ఆర్‌ఆర్ పేరిటా ఉన్నాయి. యూనివర్శల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు కొత్త అనుభూతిని పంచుతుంది. చాలా కాలం తరువాత థియేటర్లు ప్రేక్షకులతో కళ కళలాడుతున్నాయి. గత కొంతకాలంగా సినిమాలు లేక, సరైన కంటెంట్‌తో సినిమాలు రాక విసిగిపోయిన ప్రేక్షకులకు ఈ సినిమా కొత్త అనుభూతితో పాటు మంచి సినిమా చూశామన్న ఆనందాన్ని ఇచ్చింది. అందుకే ప్రేక్షకులు ఈ చిత్రానికి అత్యంత భారీ విజయాన్ని అందించారు. ముఖ్యంగా చిత్రంలో వున్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్, విజువల్స్ చూసి, తెలుగు సినిమా స్థాయిని ప్రశంసిస్తున్నారు. దీంతో పాటు ఈ చిత్రానికి సమయం కూడా కలిసొచ్చింది. ఈ మధ్య కాలంలో ఇంతటి భారీ స్థాయి సినిమా రాకపోవడంతో పాటు సినిమాకు లాంగ్ వీకెండ్ అడ్వాంటేజీగా మారింది. సినిమాలో కీలకంగా వున్న బుజ్జి కారు, ఇలా సినిమాలో పాటు చిన్నపిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు అలరించే అంశాలు ఈ చిత్రంలో వుండటం కూడా మరో కారణం.

# గిరిజన దేవర.. ఆఖరి దశకు షూటింగ్



ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తితో ఎదురుచూస్తున్న సినిమా 'దేవర1'. కొరటాల శివ రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ ఫ్రాంచైజీని సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణలతో కలిసి నందమూరి కల్యాణ్‌రామ్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం తొలి పార్ట్ షూటింగ్ దాదాపుగా ఆఖరి దశకు చేరుకుంది. ఇదిలావుంటే .. ఈ సినిమాపై అద్భుతమైన అప్‌డేట్ రివీలైంది. 'దేవర' కాన్సెప్ట్‌పై ఇప్పటికే రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. వాటన్నింటికీ తెరదింపుతూ ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న అనిరుథ్ 'దేవర' కథా నేప థ్యాన్ని రివీల్ చేసేశాడు. ప్రస్తుతం ఆయన 'దేవర' రీ-రికార్డింగ్ పనిలో ఉన్నారు. అనుకోకుండా తనిచ్చిన ఓ ప్రైవేటు ఇంటర్వ్యూలో అనిరుథ్ మాట్లాడుతూ ' 'దేవర' అద్భుతమైన సినిమా. సరికొత్త స్క్రీన్‌ప్లేతో దర్శకుడు కొరటాల శివ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇది ఒక సముద్ర ప్రాంతానికి చెందిన గిరిజనుల నేపథ్యంలో సాగే కథ. సినేరియా కొత్తగా ఉంటుంది' అంటూ తెలిపారు అనిరుథ్.

# ఉద్యోగాల కోసం కొట్లాడి.. వాయిదా వేయమంటారా



- ఇదంతా కొన్ని రాజకీయ పార్టీలు ఆడిస్తున్న డ్రామా
- ఇకనుంచి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం
- ఇంజనీరింగ్ కాలేజీలు నైపుణ్యాలపై దృష్టి సారించాలి
- ఈయేటి నుంచే రెగ్యులర్‌గా ఫీజు రియంబర్స్‌మెంట్
- త్వరలోనే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం
- గత పాలకుల కృషితో ఐటి,ఫార్మా రంగంలో నంబర్‌వన్ స్థానం
- జెఎన్‌టియూలో క్వాలిటీ ఇంజనీరింగ్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**

పదేళ్లు ఉద్యోగాల కోసం కొట్లాడిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే.. రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం రెచ్చగొడుతున్నాయని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలో కొందరు ఆమరణ దీక్షలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకే తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. గ్రూప్ వన్‌లో వన ఈస్ట్ వంద చేయాలన్న డిమాండ్‌ను అంగీకరించడానికి అభ్యంతరం లేదని, కానీ ఈ ప్రక్రియ చేపట్టగానే కోర్టు నోటిఫికేషనే కొట్టేస్తుందని అన్నారు. ఇది నిరుద్యోగ యువత గుర్తించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను తీసుకుని రాబోతున్నా మని రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ విద్యపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యపై విద్యాసంస్థల యాజమాన్యాలతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేశారు. పుస్తకాల్లో చదువులకు, బయట మార్కెట్ లో సమాజానికి ఏమాత్రం పొంతన లేకుండా ప్రస్తుతం అకాడమిక్ సిలబస్‌లు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ స్టూడెంట్లు పట్టాలు తీసుకుంటున్నారే తప్ప.. వారిలో పనితనం ఉండట్లేదని ఆయన అన్నారు. అంటే ఏటా లక్షమంది నిరుద్యోగులు వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల విద్యార్థులతో పోటీ పడే విధంగా టెక్నికల్ కోర్సులు సిలబస్ మారాలని రేవంత్ రెడ్డి కోరారు. ప్రభుత్వానికి భేషజాలు లేవు,నిరుద్యోగులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రపంచంలో అద్భుతాలు సృష్టించేది ఇంజనీర్లు మాత్రమేనని... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రస్తుతం కాలేజీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షేమమే ఫస్ట్ ప్రియారిటీగా ఉందని ఆ తర్వాతే అభివృద్ధి అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్ - 2024 లోగోను విడుదల చేశారు. ఇంజనీరింగ్ కాలేజీలు అంటే నిరుద్యోగులను ఉత్పత్తి చేసే ఫాక్టరీలుగా ఉండకూడదని సిఎం సూచించారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని.. ఈ అకాడమిక్ ఈయర్ నుంచి బకాయిలు లేకుండా ఫీజు రీయింబర్స్ చెల్లిస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నాడు ఐడిపిఎల్‌ను ఇందిరా గాంధీ పెట్టడం వల్లే నేడు ఫార్మారంగం అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరవాత హైదరాబాద్‌లో ఫార్మా రంగం బాగా అభివృద్ధి చెంది, కోవిడ్ వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగామని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి అత్యంత అవసరమైంది సివిల్ ఇంజినీరింగ్. కొన్ని కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్‌ను లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు ఉండాలి. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోంది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం కూడా అందుకు ప్రోత్సహిస్తుంది. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనం తయారు కావాలి. మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది' అని సీఎం వివరించారు. 2030 నాటికల్లో ఐటీ రంగంలో కర్ణాటకని అధిగమిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. మంచి సలహాలు ఇస్తే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు విద్యావేత్తలను కోరారు. రాబోయే రోజుల్లో సాఫ్ట్ వేర్ రంగంలో మనమే ముందుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జేఎన్‌టీయూ వీసీ బుర్రా వెంకటేశం, ఇంజినీరింగ్ కాలేజీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

# కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా.. ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. శనివారం మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఇంతటితో ఆగనట్లు కనిపిస్తోంది. మరికొంత మంది కూడా బీఆర్ఎస్‌ను వీడిన వారి బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో గాంధీ చేరారు. ఉదయం 10 గంటలకు జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎమ్మెల్యే... కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పోరేటర్లు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆదివారంఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. అరికెపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్.. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వలసలతో హస్తం పార్టీ దూకుడు పెంచింది. ఓ వైపు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల చేరికలతో శాసనసభ, మండలిలో తన బలాన్ని పెంచుకుంటున్న కాంగ్రెస్ అటు జీహెచ్ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లను చేర్చుకుని నగరంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటుంది. దీంతో జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొటర్ల సంఖ్య 56 నుంచి 41 కి చేరింది. జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్లు సంఖ్య 3 నుంచి 25 కు చేరింది. బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 39కి చేరింది.

# పార్టీ మారుతున్న వాళ్లను చూసి బాధపడక్కర్లేదు



**హైదరబాద్,నేటిధాత్రి:**

బీఆర్ఎస్‌లో గెలిచి వేరే పార్టీలో చేరుతున్న వాళ్లను చూసి బాధపడాల్సిన పనిలేదని మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. వాళ్లు అప్పుడు అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌లో చేరుతున్నామని చెప్పారని.. ఇప్పుడు కూడా అదే చెప్పి పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వాళ్లు తిరిగి వస్తామంటే ప్రజలు రానివ్వరని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. త్వరలోనే పార్టీ సమావేశాలు పెట్టుకుందామని.. కొత్తతరం నేతలను కేసీఆర్ ప్రోత్సహిస్తారని చెప్పారు. బీజేపీకి కేంద్రంలో సొంతంగా మెజారిటీ రాలేదని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ అన్నారు. టీడీపీ, జేడీయూ తదితర పార్టీల మద్దతుతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిందని తెలిపారు. ఏపీ విభజన చట్టంలో ఉన్న అంశాలపై ఇటీవల చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధాని మోదీతో మాట్లాడారని చెప్పారు. ఆ తర్వాత విభజన చట్టం షెడ్యూల్ 13లో ఉన్న పెట్రో, కెమికల్, ఆయిల్ రిఫైనరీ హబ్ ఏపీకి ఇస్తున్నట్లుగా ప్రముఖ పత్రికలో వార్తలు వచ్చాయని అన్నారు. ఇదే షెడ్యూల్ 13లో తెలంగాణకు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉందని తెలిపారు. పదేళ్లుగా అడుగుతున్నా తెలంగాణకు ఏమీ ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు.

ఏపీలో పెట్రో కెమికల్స్ రిఫైనరీ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని.. మాకు రావాల్సినవి కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నామని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ తెలిపారు. చంద్రబాబుపై కేంద్రం ఆధారపడింది కాబట్టే ఏపీకి పెట్రో, కెమికల్ హబ్ ఇస్తున్నారని.. ఇక్కడ తెలంగాణపై ఆధారపడలేదు కాబట్టే ఏమీ ఇవ్వడం లేదా అని ప్రశ్నించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం 30 ఏళ్లుగా పోరాటం జరుగుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదే మోదీకి ఏపీలో సొంతంగా సీట్లు వచ్చి ఉంటే అక్కడ కూడా ఏమీ ఇచ్చేవాళ్లు కాదని విమర్శించారు. ఏపీలో ప్రాంతీయ పార్టీ గెలిచింది కాబట్టే చంద్రబాబు అడిగినవన్నీ ఇస్తున్నారని అన్నారు. 8 మంది ఎంపీలను గెలిపించినా బీజేపీ తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిస్తోందని విమర్శించారు.

తెలంగాణకు కేంద్రం ఐటీఐఆర్ ఇవ్వలేదని.. కేసీఆర్ కొత్తగా జిల్లాలు ఏర్పాటుచేస్తే ఒక్క నవోదయ విద్యాలయం కూడా ఇవ్వలేదని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజకీయాల గురించి తప్ప రాష్ట్ర అభివృద్ధిపై ఒక్క చర్చ లేదని అన్నారు. ఏపీకి ఆయిల్ రిఫైనరీ ఇచ్చినట్లుగానే.. తెలంగాణకు విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బోయిన్‌పల్లి వినోద్ కుమార్ తెలిపారు. కొన్నిసార్లు కొన్ని కారణాలతో ఓడిపోతుండవచ్చని ఆయన అన్నారు. వచ్చే ఐదేళ్ల తర్వాత బీఆర్ఎస్ బ్రహ్మాండమైన మెజార్టీతో మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజా పాలనే తన లక్ష్యం

## తెలంగాణ అభివృద్ధికై శ్రమిస్తున్న ముఖ్యమంత్రివర్యులు



- కాంగ్రెస్ పార్టీ గెలుపులో మరియు రేవంత్ రెడ్డి సారథ్యంలో నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో పాలు పంచుకోవడం నా అదృష్టం
- నిత్యం ప్రజల్లో వుంటూ పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ కోసం ఇంకా అహర్నిశలు పని చేస్తా : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హైదరాబాద్,నేటిధాత్రి:**

హైదరాబాదులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో జిల్లా అధ్యక్షులు మరియు పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు . రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రివర్యులు అహర్నిశలు శ్రమిస్తున్నారు . ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రికి డా. రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల కుప్పలను చేసింది . కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజా పాలనే తన లక్ష్యంగా శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రేవంత్ రెడ్డి తోనే సాధ్యం. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వారి సూచన మేరకు నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో గత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల్లో ఉంటూ ప్రశ్నించే గొంతుకగా వారు చెప్పిన సూచనలు అనుసరిస్తూ ప్రతి ఒక్క పార్టీ కార్యక్రమంలో పాల్గొని ఎన్నో కేసులు మాపై పెట్టిన భయపడకుండా ఎదురు నిలిచి నాయిని రాజేందర్ రెడ్డి అడుగులో అడుగై నడిచి రేవంత్ రెడ్డి సూచించిన సలహా మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా పాల్గొ నందుకు చాలా సంతోషంగా ఉంది . ఏఐసీసీ టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ గా నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ గడిచిన ఎన్నికల్లో ప్రతిరోజు బిజెపి మరియు బిఆర్ఎస్ పై ప్రశ్నల వర్షం కురిపిస్తు, వారికి కౌంటర్ ఇస్తూ పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ప్రతి రోజు అహర్నిశలు బడుగు బలహీన వర్గాలకు చేరువలో ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ ఎన్నికల్లోను మరియు పార్లమెంటు ఎన్నికల్లో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో మరియు రేవంత్ రెడ్డి సారథ్యంలో నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో పాలు పంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను . వరంగల్ అభివృద్ధికు మన ముఖ్యమంత్రివర్యులు కృషి చేస్తానని చెప్పడం సంతోషంగా ఉందని రామకృష్ణ గారు చెప్పుకొచ్చారు. నిత్యం ప్రజల్లో వుంటూ పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ కోసం ఇంకా అహర్నిశలు పని చేస్తానని డాక్టర్ రామకృష్ణ అన్నారు.

# రెచ్చిపోతున్న రౌడీమూక

## కిడ్నాప్ కేసులో పోలీసులపైకి దాడికి రైడీల యత్నం



**హైదరాబాద్,నేటిధాత్రి:**

హైదరాబాద్‌లో రౌడీ మూకలు, దొంగల ముఠాలు రెచ్చిపోతున్నాయి. వారి ఆగడాలను అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులపైనే దాడులకు తెగబడుతున్నాయి. ఇటీవల అంబర్‌పేట వద్ద పార్థి గ్యాంగ్ ముఠా సభ్యులను పట్టుకోవడానికి పోలీసులు యత్నించగా.. నిందితులు కత్తులతో దాడి చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి మరీ వారిని అరెస్టు చేశారు. మరో రౌడీ మూక గండిపేట బృందావన్ కాలనీలో పోలీసులపై దాడికి యత్నించింది. గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ కిడ్నాప్ కేసులో నిందితులను పట్టుకునేందుకు వెళ్లగా ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులపై కత్తులు, హాకీస్టిక్స్‌తో రౌడీ మూక దాడికి యత్నించింది. వారిని కట్టడి చేయడానికి అక్కడున్న పోలీసులు స్టేషన్‌కు సమాచారం ఇచ్చి అదనపు బలగాలను రప్పించారు. దీంతో రౌడీ మూక పరారయ్యేందుకు యత్నించింది. పారిపోతున్న వారిలో నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. భూ వివాదం నేపథ్యంలో ఈ నెల 10న నరేందర్, ప్రవీణ్‌ను ఈ ముఠా సభ్యులు కిడ్నాప్ చేశారు. రూ.25 కోట్ల విలువైన స్థలంలో వీరు తిష్టవేశారు. దీంతో బాధితులు కబ్జా విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారిని అరెస్టు చేసే సమయంలో ప్రతిఘటన ఎదురైంది. ఎట్టకేలకు అరెస్టు చేసిన వారిని పోలీసులు శుక్రవారం ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపర్చగా నిందితులకు న్యాయస్థానం ఏడు రోజులు రిమాండ్ విధించింది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరించి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు

## బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి సంచలన ఆరోపణలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరించి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలామంది బీజేపీతో టచ్‌లో ఉన్నారని.. అయితే రాజీనామా చేసి రావాలని షరతు ఉండటంతో వెనుకడుగు వేస్తున్నారేమోనని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఎప్పుడైనా ఏమైనా జరగొచ్చంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. మేనిఫెస్టోల ఇచ్చిన 419 హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అతి తక్కువ కాలంలో అప్రతిష్ట మూటకట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అమృత్ పథకం నిధుల టెండర్లలో జరిగిన అవినీతిని నిరూపించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. గ్లోబల్ టెండర్లలో 40 శాతం లెస్‌కు పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే తాను రాజీనామాకు సిద్ధమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ఉందని మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదని మండిపడ్డారు. జవాబుదారీతనం లేదని.. పారదర్శకత లేదని విమర్శించారు. పేరుకే ప్రజాపాలన.. ప్రజాదర్బార్ కనరాకుండా పోయిందని తెలిపారు. ప్రజాపాలన పేరు మీద రాక్షస పాలన సాగుతోందని చెప్పారు. రేవంత్ బాబా.. దజను దొంగలుగా పాలన నడుస్తోందని ఎద్దేవా చేశారు.రేవంత్ అవినీతి పాలనపై బీజేపీ పోరాటం చేస్తుందని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజాక్షేత్రంలో అవినీతిని బయటపెడతామని చెప్పారు.

# రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య

- ప్రతి జిల్లాకు ఇక ఎసి బస్సు సర్వీసులు
- నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన పొన్నం

**నల్గొండ,నేటిధాత్రి:**

రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన బస్సులను ప్రారంభించారు. నల్గొండ-హైదరాబాద్ మధ్య నాన్‌స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# రేవంత్ వింత చేష్టలు

- ఇన్నేళ్లుగా తీసుకున్న పెన్షన్ డబ్బులు రిటర్న్ ఇచ్చేయండి..
- 80 ఏండ్ల బామ్మకు రేవంత్ సర్కార్ నోటీసులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఆసరా పెన్షన్ డబ్బులు తిరిగి చెల్లించాలంటూ కొత్తగూడెం జిల్లా దాసరి మల్లమ్మ అనే వృద్ధురాలికి అధికారులు నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టుందని చెప్పారు. కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్.. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న లబ్ధిదారుల నుంచి సొమ్ముని వెనక్కు రాబట్టే వింత చేష్టలు మొదలుపెట్టిందని విమర్శించారు. ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల నుంచి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపమని నోటీసులు ఇస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాసరి మల్లమ్మ అనే 80 ఏండ్ల ముసలమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన రూ.లక్షా 72 వేలు వెనక్కు కట్టాలని నోటీసు ఇచ్చారు. ఒంటరి మహిళగా పక్షవాతంతో బాధపడుతూ ఉన్న దాసరి మల్లమ్మ వంటి వృద్ధుల నుంచి కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ సర్కార్ అమానవీయ వైఖరికి నిదర్శనమని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విమర్శించారు. వెంటనే పేదల మీద ఇటువంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ సర్కార్ మీద తిరగబడతారని హెచ్చరించారు. కొత్తగూడెం జిల్లాలో ఆసరా పెన్షన్లపై ఇటీవల సర్వే నిర్వహించగా దాసరి మల్లమ్మ ఆసరా పెన్షన్‌కి అనర్హురాలు అని.. ఇప్పటివరకు ఆమె తీసుకున్న రూ. 1,72,928 తిరిగి ప్రభుత్వానికి 7 రోజుల లోగా చెల్లించాలని అధికారులు ఆమెకు నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

# తెలంగాణ పట్ల వివక్షను మానండి



- విమర్శలు మాని రాష్ట్రం కోసంపాటుపడండి
- బడ్జెట్‌లో కేటాయింపులు పెంచేలా చేయండి
- బీజేపీ నేతలకు వేణుగోపాలాచారి సూచన

**హైదరాబాద్,నేటిధాత్రి:**

బిజెపి నేతలు ఇక్కడి పాలనపై విమర్శలు మాని కేంద్రం నుంచి సాయం అందించే పనులు చేయాలని కేంద్రమాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బిజెపి నేతలు గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాల గురించి వారు పోరాడితే మంచిదని అన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలో దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామీని ఇవ్వడం ద్వారా ప్రజల్లో పేరు సంపాదించుకోవాలని అన్నారు. బడ్జెట్‌లో అనేక విషయాల్లో తెలంగాణకు నిధుల కేటాయింపు పెట్టాల్సి ఉందన్నారు. ఖాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ,ఐటిఐఆర్ బయ్యారం ఉక్కు తదితర హామీల విషయంలో కేంద్రం మాట తప్పిందని అన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. ఇప్పటికే సిఎం, మంత్రులు ఢిల్లీలో ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారని అన్నారు. అవన్నీ సాధించాలని సూచించారు. నిధుల విడుదలలో తెలుగు రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. జీఎస్టీ బకాయిలు సహా రాష్ట్రానికి రావాల్సిన నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. బడ్జెట్‌లో ఏ మేరకు సాయం చేస్తారో చూస్తామని అన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.

**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999